
జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య విరచిత

గురు అష్టకమ్ - భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute

మానవ జీవితంలో ఒక గురువును కలిగి ఉండడం అన్నదానికి, భారతదేశ సంస్కృతిలో ఎంతో ప్రాధాన్య ఆపాదించబడింది. ఈ సాంస్కృతిక సిద్ధాంతాన్నే గురు అష్టకం ఉటంకిస్తుంది. అది జగద్గురువులు ఈ అష్టకం ద్వారా, మానవులు తమ జీవితంలో గొప్పవి అని భావించే వివిధ అంశాలైన కీర్తి - పదవి - ధనం - అందం - తెలివి - ప్రతిభ - సంపదలు - అద్భుతమైన కుటుంబం ఇలా ఒక జాబితాని పేర్కొంటూ, తరువాత 'గురువు పాదాల వద్ద నిలపలేని మనస్సు ఉండీ ఏమి లాభం? అని వాటినన్నిటినీ ఆయన కొట్టి పారేస్తారు.

గుర్వాష్టకమ్ - భావార్థముతో.

01. శరీరం సురూపం తథావా కళత్రం
యశశ్చారు చిత్రం ధనం మేరుతుల్యమ్।
మనశ్చేన్న లగ్నం గరురంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

అందమైన శరీరము, సుందరియగు భార్య, గొప్పకీర్తి, బంగారు కొండతో సమానమైన ధనము ఉన్ననూ గురువుయొక్క పాదపద్మములయందు మనస్సు లగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -

02. కళత్రం ధనం పుత్ర పౌత్రాది సర్వం
గృహం బాంధవాః సర్వమేతద్ధి జాతమ్।
మనశ్చేన్న లగ్నం గురురంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

భార్య, ధనము, పుత్రులు, పౌత్రులు, ఇల్లు, బంధువులు మొదలైన వన్నీ ఉన్ననూ గురువుయొక్క పాదపద్మములయందు మనస్సు లగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -

03. షడంగాదివేదో ముఖే శాస్త్రవిద్యా
కవిత్వాది గద్యం సపద్యం కరోతి।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

ఆరు అంగములతో కూడిన వేదములు, శాస్త్రములు, గద్య పద్యములు రచించగల శక్తి ముఖమునందున్ననూ గురువుయొక్క పాదపద్మముల యందు మనస్సులగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -

04. విదేశేషు మాన్యః స్వదేశేషు ధన్యః
సదాచారవృత్తేషు మత్తో న చాన్యః।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

విదేశములలో సన్మానము లభించినది, స్వదేశమున కీర్తి ఏర్పడినది. సదాచార సంపన్నుడు నా కంటే వేరొకడు లేడు అయినా గురువుయొక్క పాదపద్మముల యందు మనస్సు లగ్నము కానిచో ఏమిప్రయోజనము?

\- - - - - -

05. క్షమామండలే భూభూపాలవృందైః
సతీ సేవితం యస్య పాదారవిందం।

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

భూమండలము నందలి రాజులందరిచే సేవింపబడు పాదపద్మములు కలవాడైననూ మనస్సు గురువుయొక్క పాద పద్మముల యందు లగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -

06. యశో మే గతం దిక్షు దానప్రతాపా
జ్జగద్వస్తు సర్వం కరే యత్ప్రసాదాత్।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

నేను చేయు దానముల ప్రభావమువలన కీర్తి ఎల్లెడల వ్యాపించినది. గురువు అనుగ్రహము వలన ప్రపంచమందలి సమస్త వస్తువులు నా చేతికి వచ్చినవి. కానీ మనస్సు గురువుయొక్క పాద పద్మములయందు లగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -

07. న భోగే న యోగే న వా వాజిరాజౌ
న కాంతాముఖే నైవ విత్తేషు చిత్తమ్।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

భోగము నందు - యోగము నందు - గుఱ్ఱాలు మొదలైన వాటి యందు - స్త్రీల యందు - ధనము నందు కోరిక లేదు. అయినా మనస్సు గురువుయొక్క పాద పద్మముల యందు లగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -

08. అరణ్యే న వా స్వస్య గేహే న కార్యే
న దేహే మనో వర్తతే మే త్వ నర్ఘ్యే।
మనశ్చేన్న లగ్నం గురోరంఘ్రిపద్మే
తతః కిం తతః కిం తతః కిం తతః కిమ్॥

అరణ్య నివాసమునందు కానీ, స్వగృహ నివాసమునందు కానీ ఏ కార్యమునందు కానీ నా మనస్సు లేదు. అమూల్యమైనదానిని అది కోరుచున్నది. గురువుయొక్క పాద పద్మములయందు మనస్సు లగ్నము కానిచో ఏమి ప్రయోజనము?

\- - - - - -


09. గురోరష్టకం యః పఠేత్పుణ్యదేహీ
యతిర్భూపతిర్బ్రహ్మచారీ చ గేహీ।
లభేద్వాంఛితార్థం పదం బ్రహ్మసంజ్ఞం
గురోరుక్తవాక్యే మనో యస్య లగ్నమ్॥

సన్యాసి – రాజు – బ్రహ్మచారి – గృహస్థుడు వీరిలో ఎవడైననూ ఈ గుర్వష్టకమును పఠించినచో పుణ్యాత్ముడగును. గురువు చేయు ఉపదేశములయందు మనస్సు లగ్నము చేయువాడు పరబ్రహ్మ రూపమైన వాంఛితార్థమును పొందును.

\- - - - - -

॥ ఇతి శ్రీ ఆదిశంకరాచార్య విరచిత గుర్వాష్టకమ్ సమాప్తమ్ ॥

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియచేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute